# సంస్కారంతో కూడిన విద్యతోనే సంపూర్ణ విజయం

❖ ట్రిపుల్ ఐటీ విద్యార్థులతో ఇంటరాక్షన్‌లో మంత్రి దామోదర్ రాజనర్సింహ

❖ సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలి

❖ తల్లిదండ్రులు, గురువులను గౌరవించాలని విద్యార్థులకు మంత్రి సూచన



**దశ, సంగారెడ్డి:** సంస్కారం, సమాజం పట్ల అవగాహన, బాధ్యత కలిగిన విద్యా బోధనే విద్యార్థులను విజయతీరాలకు చేరుస్తుందని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించడంలో తల్లిదండ్రుల ప్రేమ, గురువుల మార్గదర్శకత్వం చాలా అవసరమని ఆయన పేర్కొన్నారు. మహబూబ్‌నగర్‌లో నూతనంగా నిర్మించనున్న ట్రిపుల్ ఐటీ క్యాంపస్ భవనాలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి శనివారం శంకుస్థాపన చేసిన అనంతరం, అక్కడే ఏర్పాటు చేసిన సభలో మంత్రి దామోదర్ రాజనర్సింహ విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. విద్యార్థుల భవిష్యత్ లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. "మన సంస్కృతిలో తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవాలు.. మాతృదేవోభవ, పితృదేవోభవ అన్నదే మన తొలి పాఠం. అమ్మ ప్రేమలో ఆప్యాయత కనిపిస్తే, నాన్న ప్రేమ మౌనంగా ఉంటూనే మనల్ని ఉన్నత శిఖరాలకు నడిపిస్తుంది. తల్లిదండ్రుల ప్రేమ, గురువుల మార్గదర్శకత్వం.. ఈ రెండూ కలిస్తేనే విజయం మీ సొంతమవుతుంది. "అని మంత్రి పేర్కొన్నారు. ఐఏఎస్ కావడమే లక్ష్యం ఈ సందర్భంగా పార్థసారథి రెడ్డి అనే ఐఐఐటీ విద్యార్థి మాట్లాడుతూ.. తనకు ఐఏఎస్ అధికారి కావడం లక్ష్యమని, జిల్లా వెనుకబాటుతనాన్ని పారద్రోలడమే తమ బాధ్యత అని తెలిపాడు. మీ జీవితంలో స్ఫూర్తి ఎవరని మంత్రిని ప్రశ్నించగా.. మంత్రి బదులిస్తూ "తల్లిదండ్రులు, గురువులే నా స్ఫూర్తి. కేవలం పుస్తక జ్ఞానమే కాదు.. విజ్ఞత (Wisdom), సంస్కారం కలిగినప్పుడే విద్యార్థి పరిపూర్ణుడవుతాడు. సమాజంలో మీరు ఒక భాగం, సమాజానికి తిరిగి ఇవ్వాల్సిన బాధ్యత మీపై ఉంది" అని మంత్రి సమాధానం ఇచ్చారు. అమ్మాయిల చదువుకే పెద్దపీట.. అనంతరం శ్రీవిద్య అనే విద్యార్థిని మాట్లాడుతూ.. తాను యూపీఎస్సీ ఎగ్జామ్‌లో మంచి ర్యాంక్ సాధించి ఐఏఎస్ అవుతానని ఆత్మవిశ్వాసంతో చెప్పింది. మంత్రి స్పందిస్తూ "చదువులో, నాయకత్వ లక్షణాల్లో అమ్మాయిలే ముందుంటున్నారు. మన ముఖ్యమంత్రి కి కూడా ఆడపిల్లల చదువంటేనే ఎక్కువ మక్కువ" అంటూ సీఎం రేవంత్‌రెడ్డి గారు బాలికల విద్య కోసం తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు. విద్యార్థిని ఇంగ్లీషులో మాట్లాడిన తీరు, ఆమె కమ్యూనికేషన్ స్కిల్స్‌ను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.వేదికపైనే రియల్ ఇన్‌స్పిరేషన్‌ఐఏఎస్ కావాలన్న విద్యార్థుల లక్ష్యాలకు మంత్రి అక్కడికక్కడే స్ఫూర్తిని నింపారు. వేదికపై ఉన్న విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణా, జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, మహిళా ఐపీఎస్ అధికారినిని విద్యార్థులకు చూపిస్తూ.. "మీరు కోరుకున్న లక్ష్యానికి ప్రతీకలు ఇక్కడే ఉన్నారు. యోగితా రాణా కశ్మీర్ నుంచి వచ్చి ఇక్కడ సేవలందిస్తున్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకోండి" అని వారిని విద్యార్థులకు పరిచయం చేశారు. ముగ్గురు అధికారిణులతో మాట్లాడించి, విద్యార్థిణులు ఇన్‌స్పైర్ అయ్యేలా చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# హెల్మెట్, సీట్ బెల్ట్ పెట్టుకోవడం మరవద్దు

❖ ఎస్సై అజయ్ కుమార్

**దశ, నడిగూడెం :** రోడ్డు ప్రమాదాల క్షతగాత్రులను త్వరగతిన ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడడంలో పౌరులు బాధ్యతగా ఉండాలని నడిగూడెం ఎస్ఐ అజయ్ కుమార్ తెలిపినారు. రోడ్డు భద్రత అరైవ్ ఎలైవ్ కార్యక్రమంలో భాగంగా బృందావనపురం గ్రామంలో నడిగూడెం పోలీసుల ఆధ్వర్యంలో ప్రజా అవగాహన కార్యక్రమం నివారించడం జరిగిందని నడిగూడెం ఎస్ఐ అజయ్ కుమార్ తెలిపారు హెల్మెట్ వినియోగం, సీట్ బెల్ట్ పేట్టుకోవడం, ప్రమాద సమయంలో గోల్డెన్ హవర్, ప్రయాణ సమయల్ రోడ్డు వినియోగం మొదలగు అంశాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం సంభవించినప్పుడు త్వరితగతిన క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించడంలో పౌరులు బాధ్యతగా ఉండాలని గోల్డెన్ అవర్ రెస్పాన్స్ టైం లో చికిత్స అందించి ప్రాణదాతలు కావాలని కోరారు. అజాగ్రత్తల వల్లనే ఎక్కువ రోడ్డు ప్రమాదాల సంభవిస్తున్నాయని ప్రతి ఒక్కరు ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందాలని. హెల్మెట్ ధరించడం సీట్ బెల్ట్ పెట్టుకోవడం మరవద్దని ఇవి రక్షణగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పౌరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ ఎస్టి జనరల్




**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల రిజర్వేషన్లను ప్రభుత్వం ఖరారు చేసింది. దీంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐడిఓసిలో శనివారం వార్డుల వారిగా రిజర్వేషన్లను లాటరీ పద్ధతిలో కేటాయింపులు చేశారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఎస్టీ జనరల్ కు కేటాయించగా, అశ్వరావుపేట మున్సిపల్ చైర్మన్ జనరల్ మహిళ, ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ బీసీ మహిళకు కేటాయిస్తూ అధికారికంగా ప్రకటించారు. కొత్తగూడెంలో కొత్తగా ఏర్పాటు చేసిన కార్పొరేషన్‌కు తొలిసారిగా ఎన్నికలు జరగనున్నాయి. కొత్తగూడెంలో పాల్వంచ, సుజాతనగర్‌ను కలపడంతో మొత్తం 60 డివిజన్లుగా ఏర్పాటు చేశారు. దీంతోపాటు నరసరావుపేట కూడా కొత్తగా మున్సిపాలిటీ అవడంతో అక్కడ కూడా 20 వార్డుల రిజర్వేషన్ ను లాటరీ ద్వారా తీశారు. గతంలో ఉన్న ఇల్లెందు మున్సిపాలిటీ 24 వార్డులు ఉండగా అక్కడ కూడా లాటరీ పద్ధతి ద్వారా రిజర్వేషన్ కేటాయించారు. ఇప్పటికే ఎదురుచూస్తున్న ఆశావాహులు ఏ వార్డుల్లో ఎవరు పోటీ చేసే అవకాశం ఉందో అనేది రిజర్వేషన్ జాబితాను చూసుకుని పోటీకి సిద్ధపడుతున్నారు.

## క్రికెట్ పోటీ విజేత లకు బహుమతుల పంపిణి



**దశ, ఎల్లారెడ్డిపేట:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేట ఫ్రెండ్స్ యూత్ అధ్వర్యం లో చేపట్టిన సీనియర్స్ వర్సెస్ జూనియర్స్ ఫైనల్ క్రికెట్ మ్యాచ్ లో విన్నర్ కప్,రన్నర్ కప్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ రెండు బ్యాట్లు, అయిదు బంతులు రేవంత్ మిత్రమండలి సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు గూడ విజయ్ రెడ్డి స్పాన్సర్ చేశారు. సీనియర్స్ టీమ్ గెలవడం వల్ల విన్నర్ కప్, మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గూడ విజయ్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా విజయ్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో తోడ్పడతాయని అన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ మేడిపల్లి జ్యోతి దేవానందం, ఉపసర్పంచ్ గూడ నారాయణ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గూడ పద్మారెడ్డి , బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షుడు లోకుర్తి బాలమల్లు , బీజేపీ గ్రామ అధ్యక్షుడు కిషన్ రెడ్డి , ప్రదీప్ రావు , కిరణ్ , రాజు , శ్రావణ్ , శ్రీనివాసరెడ్డి ,స్నేహితులు, యువత, ఈగల్స్ యువత తదితరులు పాల్గొన్నారు.



# యువత నిబద్ధతో చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలి

❖ యువకుడిని సన్మానించిన ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు.

**దశ, ఎల్లారెడ్డిపేట :** భారత ప్రభుత్వం జాతీయ రక్షణ విభాగంలో ఇటీవల నిర్వహించిన ఉద్యోగాల నియామకాల్లో బొప్పాపూర్ గ్రామంలోని కాకుల గుట్టకు చెందిన బత్తుల అనిల్ బిఎస్ఎఫ్ లో ఉద్యోగం సాధించాడు. ఈ సందర్భంగా బొప్పాపూర్ గ్రామ ఉపసర్పంచ్ కొండాపురం వెంకట్ రెడ్డి,12 వ వార్డు సభ్యులు ముత్యాల చంద్రారెడ్డి,10 వ వార్డు సభ్యులు బొమ్మనివేణి కృష్ణ లు అనిల్ ని శాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ కొండాపురం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, పోటీ పరీక్షలకు ధీటుగా శిక్షణ తీసుకొని పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. కోచింగ్ తీసుకోవడానికి ఆర్థికంగా ఇబ్బంది పడేవారు ఎవరైనా ఉంటే బొప్పాపూర్ గ్రామ పాలకవర్గం తరుపున వారికీ ఉచితంగా కోచింగ్ ఇప్పించే ఏర్పాటు చేస్తామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ముత్యాల దీపక్, బత్తుల అరవింద్, ఇల్లేందుల ప్రసాద్ లు తదితరులు పాల్గొన్నారు.

# ముంబై, మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికలలో బిజెపి ఘన విజయం బీజేపీ సంబరాలు



**దశ ఓయూ:** నాచారం, Hmt నగర్ డివిజన్ పరిధిలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో ముంబై, మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికలలో బిజెపి ఘనవిజయ సంబరాలు. మహారాష్ట్ర, ముంబై మున్సిపల్ ఎన్నికలలో బిజెపి ఘన విజయం సాధించిన సందర్భంగా నాచారం, HMT నగర్ డివిజన్ పరిధిలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో పటాకులు, కాలుస్తూ మిఠాయిలు PANCHI సంబరాలు చేసుకున్న బిజెపి నాయకులు. ఈ సందర్భంగా గోపాల్ గౌడ్ గారు మాట్లాడుతూ ఈ విజయం అవినీతి, కుటుంబ పాలకుల నిరంకుశ పాలనకు చెంపపెట్టు అని ఈ విజయం మహారాష్ట్ర తోనే ఆగదు అని రానున్న ప్రతి ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధిస్తుందని ఇది ఆరంభం మాత్రమే అని తెలిపారు. మోదీ గారు ఉన్నంత కాలం బిజెపి జెండా దేశంలో రెపరెపలాడుతుందని తెలియచేసారు,ఈదేశంలో ఉండాలంటే వందేమాతరం పాడాల్సిందే అని తెలిపారు. తెలంగాణ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కూడా బిజెపి ఘన విజయం సాంధించి చూపిస్తామని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి నాయకులు రాజి రెడ్డి, రమేష్,మోర సింహారెడ్డి, గంధమల్ల గోపి, వేణుగోపాల్, సురేందర్, శేఖర్ గుప్తా, నవీన్ చింటూ, లక్ష్మారెడ్డి, వెంకటరమణ,ప్రసాద్, క్రాంతి కుమార్, సాగర్,డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజులవాని, అరుణ,పార్వతి, మరియు ఇతర నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు

## యాదగిరిగుట్టలో భక్తుల రద్దీ


❖ దర్శనానికి 2గంటలకు పైగా సమయం




**దశ, యాదగిరిగుట్ట:** తెలంగా ణలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట భక్తుల రద్దీతో కిటకిటలాడింది. సంక్రాంతి పండుగ తో వరుస సెలవులు రావడం లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి పెద్ద ఎత్తున భక్తులు, ప్రజలు యాదగిరిగుట్టకు తరలివచ్చారు. శనివారం ప్రధానాలయము, మాడవీధుల్లో ఎక్కడ చూసినా భక్తుల జన సందోహమే కనిపించింది. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ నేపథ్యంలో భక్తులను అలరించేందుకు శ్రీ వైష్ణవి డాన్స్ అకాడమీ, యోగిని నృత్యాలయం ఆశాజ్యోతి వారిచే కూచిపూడి నృత్య కార్యక్రమము నిర్వహించారు. ఈ నేపథ్యంలో యాదగిరిగుట్టకు తరలివచ్చిన భక్తుల ద్వారా శనివారం ఒక్కరోజు రూ 35,07,311 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు తెలియజేశారు. ఇందులో ప్రసాద విక్రయం, వీఐపీ బ్రేక్ దర్శనం, వాహన పూజ తదితరాల వాటి ద్వారా అధిక ఆదాయం సమకరించి.

# ఛాతీ నొప్పితోనూ కర్తవ్య నిబద్ధత

❖ 40 మంది ప్రాణాలు కాపాడి కన్నుమూసిన ఆర్టీసీ డ్రైవర్ జనార్ధన్






**దశ, సంగారెడ్డి :** అందోల్ నియోజకవర్గం పల్వట్ల గ్రామ శివారు పరిధిలో శుక్రవారం హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. ప్రయాణికులతో వెళ్తున్న ఆర్టీసీ బస్సు డ్రైవర్ జనార్ధన్‌కు అకస్మాత్తుగా ఛాతీలో తీవ్రమైన నొప్పి రావడంతో అప్రమత్తమై బస్సును రోడ్డు పక్కకు చాకచక్యంగా నిలిపివేశారు. ఈ చర్యతో బస్సులో ప్రయాణిస్తున్న దాదాపు 40 మంది ప్రయాణికుల ప్రాణాలు కాపాడారు. ఘటనను గమనించిన ప్రయాణికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా, వట్పల్లి 108 సిబ్బంది సకాలంలో సంఘటనా స్థలానికి చేరుకుని ప్రథమ చికిత్స అందించి జనార్ధన్‌ను జోగిపేట ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్య చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించగా, చికిత్స పొందుతూ సాయంత్రం జనార్ధన్ కన్నుమూశారు. తన ప్రాణాలు ప్రమాదంలో ఉన్నా ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యం ఇచ్చి వృత్తి ధర్మాన్ని చాటుకున్న జనార్ధన్‌ను గ్రామ ప్రజలు కన్నీటి పర్యంతమయ్యేలా నివాళులు అర్పించారు. ఇలాంటి బాధ్యతాయుత డ్రైవర్లు ఆర్టీసీలో ఉండటం ప్రయాణికుల అదృష్టమని కొనియాడారు. ఆకస్మిక మృతితో బ్రాహ్మణపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. జనార్ధన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు.



# మల్లుపల్లిలో సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం

**దశ, రాజన్న సిరిసిల్ల జిల్లా:** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లుపల్లి గ్రామ సర్పంచ్ సత్తయ్య యాదవ్ తోపాటు యాదవ వార్డు సభ్యులను అఖిల భారత యాదవ మహాసభ గంభీరావుపేట మండల అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు కృష్ణకాంత్ యాదవ్ మాట్లాడుతూ యాదవులు రాజకీయంగా ఎదగాలని ఐకమత్యంగా ఉండాలని కోరారు. ఎన్నికలు ఏవైనా మన యాదవులు ఎన్నికలలో పోరాడి మన సత్తా చాటాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మామిళ్ల రాజు యాదవ్,బుర్రవేణి రాజు యాదవ్,కొక్కు వెంకట యాదవ్, ఎక్కల దేవి చంద్రం యాదవ్, మల్లుపల్లి యాదవ సంఘం అధ్యక్షులు ఊరడి రాజయ్య యాదవ్,వార్డు మెంబర్లు బుర్రవేణి రేవతి పరశురాములు యాదవ్, బుర్రవేణి మహేష్ యాదవ్, మారవెని సత్తి యాదవ్, కొమురయ్య,అరవింద్, యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక చేపట్టిన గ్రుహజ్యోతి పథకం



**దశ, నడిగూడెం :** ఏక్లాష్‌ఖాన్‌పేట తండా గ్రామంలో పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గ్రుహజ్యోతి సందేశాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ పథకం అమలుతో గ్రామ ప్రజలపై ఉన్న విద్యుత్ ఖర్చు భారం గణనీయంగా తగ్గిందని తెలిపారు. పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకొని ప్రభుత్వం చేపట్టిన ఈ గ్రుహజ్యోతి పథకం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారిందని పేర్కొంటూ, తెలంగాణ ప్రభుత్వానికి ఏక్లాష్‌ఖాన్‌పేట తండా సర్పంచ్ ధరావత్ వరలక్ష్మి డా. వెంకట రమణ కృతజ్ఞతలు తెలిపారు.

# బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గా కృష్ణహరి యాదవ్

❖ సీనియర్ కార్యకర్తకు దక్కిన అవకాశం

❖ నియామక పత్రాన్ని అందించిన మండల అధ్యక్షులు రామచంద్రారెడ్డి



**దశ, ఎల్లారెడ్డిపేట:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్ పూర్ గ్రామానికి చెందిన సింగర వేణి కృష్ణ హరి యాదవ్ ను నియమించినట్లు తెలిపిన బీజేపీ మండల అధ్యక్షులు రేపాక రామచంద్ర రెడ్డి. అనంతరం కృష్ణ హరి యాదవ్ కు నియామక పత్రంను అందజేశారు.ఈ సందర్భంగా కృష్ణహరి యాదవ్ మాట్లాడుతూ మండలంలో బిజెపి బలోపేతం కు కృషి చేస్తానని,కేంద్ర ప్రభుత్వం నిరుపేద ప్రజల కొరకు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని అన్నారు.రానున్న ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా పనిచేసి బిజెపి పార్టీ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. మండలంలో సీనియర్ కార్యకర్తగా గుర్తించి మండల ప్రధాన కార్యదర్శిగా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నరసింహ స్వామి దర్శించుకున్న నేతలు



**దశ యాదగిరిగుట్ట:** యాదగిరి లక్ష్మీనరసింహస్వామిని ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. అనంతరం స్వామివారి మహా లడ్డు ప్రసాదం అందజేశారు.